## తెలంగాణ హరిత హారము నినాదములు

1. పచ్చని చెట్లు - ప్రగతి కి మెట్లు
2. చెట్లను పెంచు - ఆరోగ్యాన్ని పంచు
3. చెట్లె జగతికి ప్రాణాధారం
4. కదిలే బొమ్మల చాటున బాధలను మింగుతుంది
   తనలో దాగిన మధువును అందరికీ పంచుతుంది.
5. చెట్లను నీవు రక్షిస్తే చెట్లు నిన్ను రక్షిస్తాయి.
   (వృక్షో రక్షతి రక్షితః)
6. ప్రకృతి ప్రసాదించిన వరమే వృక్షం - జగతికి జీవన సౌబాగ్యానికి అదే సాక్ష్యం
7. కాలుష్యాల భక్షణకు చెట్లే సకల జగద్రక్ష
8. పర్యావరణాన్ని రక్షించు పచ్చని చెట్లు పెంచు
9. అడవికి నిప్పు - పర్యావరణానికి ముప్పు
10. చెట్లను నాటుదాం - ప్రకృతిని రక్షిద్దాం
11. ఉద్యమంగా కదులుదాం - ఊరంతా మొక్కలు నాటుదాం.
12. చెట్టు లేని ఊరు - ఎన్నో కష్టాల పేరు
13. చెట్టే మనిషికి తోడు - చెట్టే పుడమికి జోడు
14. వన సంపద - సర్వ సంపదల కన్నా మిన్న
15. అమ్మ ప్రేమనిస్తుంది - చెట్టు నీడనిస్తుంది.
16. మంచితనం మనిషికి అందం - పచ్చదనం ఊరికి అందం
17. మనకు బతుకు నిచ్చిన చెట్లను బతుకంతా బతకనిద్దాం
18. వృక్షాలను రక్షించు - ఆరోగ్యంగా జీవించు
19. మొక్కలు భగవంతుని ప్రేమకు ప్రతిరూపాలు
20. చెట్ల పెంపకానికి అడ్డు లేదు - సుఖవంతమైన జీవితానికి అదుపులేదు
21. పశుపక్ష్యాదులు, వృక్షాలు మనలను రక్షించే దేశ సంపద
22. ఆరోగ్య దీపిక - అడుగుకొక చెట్టు నాటిక
23. చక్కగా పెరిగె చెట్టు - మన జీవితాలకు ఆయువు పట్టు
24. శబ్ద కాలుష్యం తగ్గించు - నచ్చిన చెట్టు పెంచు
25. వానకురవాలా - చెట్లు నాటాలా

# హరితహారం ప్రతిజ్ఞ

సుసంపన్నమైన, సస్యశ్యామలమైన మన తెలంగాణ నవ యవ్వనంతో తొణికిస లాడుతు ఉరక లెత్తించే ఉత్సాహంతో ముందుకు, మున్ముందుకు పరుగులు తీస్తూ, అన్ని రంగాల్లో అద్వితీయమైన ప్రగతిని నమోదు చేస్తూ, బంగారు తెలంగాణ గ రూపు దిద్దుకుంటున్న ఈ సమయంలో మన తెలంగాణ తల్లికి హరితహారాన్ని సమర్పించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని, మరియు నావంతుగా పది, నా సహచరులతో పది చొప్పున మొక్కలు నాటింపచేస్తానని ప్రతిజ్ఞ చేయుచున్నాను.